పవర్‌ఫుల్

నాడు

ఉత్తర నియోజకవర్గంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి వినియోగదారులు గతంలో అనేక ఇబ్బందులు పడేవారు. గాలి వేస్తే పాత విద్యుత్ కండక్టర్లు ఎప్పుడు తెగిపోతాయో తెలియని పరిస్థితి. పాడైన కండక్టర్ల వల్ల విద్యుత్ సరఫరాలో నాణ్యత తగ్గేది. స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండటం వల్ల వైర్లు వేలాడేవి. సమీపంలోని ఇళ్ల వద్ద ప్రమాదకర పరిస్థితులు ఉండేవి. ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెరిగినా విద్యుత్ కనెక్షన్లకు సరిపోయేది కాదు. దీంతో ట్రిప్పింగ్ అయ్యేది. దీన్ని సరిచేయడానికి విద్యుత్ సిబ్బంది చాలా ఇబ్బంది పడేవారు. లో ఓల్టేజీతో విద్యుత్ పరికరాలు దెబ్బతినేవి.

నేడు

నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పరిస్థితి అంతా మారింది. ప్రస్తుతం ఉన్న పాత ట్రాన్స్‌ఫార్మర్లకు అనుబంధంగా అధిక కెపాసిటీ కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, దూరం తగ్గిస్తూ కొత్త విద్యుత్ స్తంభాలు, పాత కండక్టర్ల స్థానంలో కొత్త కండక్టర్లు ఏర్పాటు చేశారు. దీంతో వేసవిలో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయవచ్చు. లో ఓల్టేజీ సమస్య తీరింది.

- జోన్–2 పరిధిలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం
- నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు
- కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్ల ఏర్పాటు
- రూ.1.61 కోట్లతో పనులు
- వినియోగదారుల హర్షం

ఇది కదా అభివృద్ధి

మురళీనగర్: వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఏపీఈపీడీసీఎల్ ద్వారా నియోజకవర్గంలో రూ.1.61 కోట్ల విలువైన పనులు నిర్వహించి విద్యుత్ సమస్యలు తీర్చింది. దీంతో 24 గంటలూ విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఢోకా లేకుండా చేయగలిగారు. దీని వల్ల మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ జోన్–2 ఈఈ బీకే నాయుడు తెలిపారు. ఈ చర్యల వల్ల లక్షా 50 వేల మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూరింది.


సత్యానగర్‌లో లోడ్ ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్


బర్మాక్యాంపులో ఎస్ఎస్71 ఎల్ఆర్‌కు అనుబంధంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్


ఎల్‌బీ నగర్‌లో 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్

జోన్–2 సెక్షన్ల పరిధిలో చేపట్టిన పనులు

మర్రిపాలెం సెక్షన్‌లో రూ.13 లక్షలతో 53 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.

- 5 కి.మీ. నిడివి కలిగిన పాత కండక్టర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు.
- రూ.32 లక్షలతో జయప్రకాష్‌నగర్, అరుంధతీ నగర్ ప్రాంతాల్లో 100 కేవీఏ అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కప్పరాడ సచివాలయం వద్ద 40 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు.
- కప్పరాడలోని ప్రగతినగర్ అపార్ట్‌మెంట్, సంజీవయ్య కాలనీల్లో 100 కేవీఏలను 160 కేవీఏలుగా మార్చారు.
- రూ.3 లక్షలతో కప్పరాడలో 300 మీటర్ల 3ఫేజ్ వైరు ఏర్పాటు చేశారు.

మురళీనగర్ సెక్షన్‌లో రూ.44 లక్షలతో 190 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.

- రూ.16 లక్షలతో విద్యుత్ సంబంధిత ప్రమాదాల నివారణ, సమస్యలు అధిగమించడానికి 9 కి.మీ. కండక్టర్ ఏర్పాటు చేశారు. సత్యానగర్‌లో కేబుల్ కండక్టర్‌ను ఉపయోగించారు.
- రూ.34 లక్షలతో ఏస్సార్ నగర్, సత్యానగర్, బర్మా కాలనీ, బర్మా క్యాంపు-1, బర్మా క్యాంపు-2 ప్రాంతాల్లో మొత్తం అదనంగా 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు.

ఎన్ఎస్‌టీఎల్ సెక్షన్ పరిధిలో రూ.19 లక్షలతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.


సత్యానగర్‌లో కేబుల్ కండక్టర్


కామాక్షినగర్‌లో 70 ఎల్ఆర్‌కు అనుబంధంగా 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్

ఇబ్బందులు తొలగాయి



మా ప్రాంతంలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతుండటం వల్ల వాటి కింద నుంచి నడవాలంటే భయం వేసేది. గాలి వీస్తే ఏమవుతుందోనని భయాందోళనలు చెందేవారం. కొత్త స్తంభాలు మధ్యలో వేయడం, కొత్త కండక్టర్ల ఏర్పాటు చేయడం వల్ల ఈ ఇబ్బందులు తొలగాయి. విద్యుత్ సరఫరాలో నాణ్యత పెరిగింది.

– రూపా ప్రకాష్, వర్మా కాంప్లెక్స్

లో ఓల్టేజీ సమస్య తీరింది



మురళీనగర్ పరిసరాల్లో మురికివాడలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఎక్కువగా జరిగాయి. వినియోగదారులు ఏడాదికేడాది పెరుగుతూ ఉన్నారు. దీని వల్ల అక్కడి ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం చాలక విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడేది. లో ఓల్టేజీ వల్ల చాలా ఇబ్బంది పడేవారు. ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్లకు అనుబంధంగా లోడ్ రిలీఫ్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త కండక్టర్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సమస్యలు తగ్గాయి.

– చింతాడ రామారావు, మురళీనగర్ సెక్టార్–3

క్లుప్తంగా

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి గుడివాడ అమరనాథ్, ఏపీటీఎఫ్ ప్రతినిధులు

మురళీనగర్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీటీఎఫ్) డైరీని శనివారం రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ డైరీతో పాటు నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించి ఉపాధ్యాయులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ విశాఖ జిల్లా శాఖ అధ్యక్షుడు కొటాన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి.రామకృష్ణారావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కె.ఎల్.ఎస్.ధర్మారావు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతి రాజు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు వై.శ్రీనివాస్, ఎన్.సన్యాసినాయుడు, ఎంఎస్ ప్రకాశరావు, బొబ్బిలి ముత్యాలనాయుడు, కొండలరావు, జి.నాగభూషణరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 'గ్రీవెన్స్'


వినతులు పరిశీలిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. వాటిని కె.కె.రాజు పరిశీలించి కొన్ని అర్జీలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

బుల్లయ్య కళాశాలలో క్విజ్ పోటీలు


క్విజ్ పోటీలో పాల్గొన్న జూనియర్ కళాశాలల విద్యార్థులు

సీతంపేట: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీ స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల వాణిజ్యం, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం క్విజ్ ప్రిలిమనరీ పోటీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు 34 టీములుగా ఏర్పడి, మొత్తం 185 మంది పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జనవరి 5న క్విజ్ ఫైనల్ పోటీ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బుల్లయ్య కళాశాల ప్రిన్సిపాల్స్, వాణిజ్య, మేనేజ్‌మెంట్ విభాగం అధిపతులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలి

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జీవీఎంసీ పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆయా ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులతో సీఐ సాయి మాట్లాడారు. ఉద్యోగం పెర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని పలు డిమాండ్లతో కూడిన ఆందోళన చేసిన 19 మందిని ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్ట్ చేసి పూచీ కత్తుపై విడుదల చేసినట్టు కంచరపాలెం పోలీసులు తెలిపారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు

కంచరపాలెం: గొల్లకంచరపాలెంలోని కోదండ సీతారామ, ధనలక్ష్మి దేవి, సంపత్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సుప్రభాతసేవ, విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సంక్షేమం, అభివృద్ధే సీఎం ధ్యేయం

- మేయర్ గొలగాని హరివెంకటకుమారి
- 49వ వార్డులో రూ.1.12 కోట్లతో అభివృద్ధి పనులు


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, కె.కె.రాజు, అల్లు శంకరరావు

మురళీనగర్: ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించడం, ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధే చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్యక్షుడు అల్లు శంకరరావు ఆధ్వర్యంలో శనివారం 49వ వార్డులో రూ.1.12 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సంక్షేమంతోపాటు అభివృద్ధి పనులు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. కె.కె.రాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం 49వ వార్డులో అదనంగా బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతోపాటు సుదర్శన్ పార్కు, ప్రశాంతి పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ముందుగా సుదర్శన్ పార్కు వద్ద అభివృద్ధి పనులను మేయర్ హరివెంకటకుమారి, కె.కె.రాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, డీఈ భరణి, డైరెక్టర్లు ఎస్.రవికుమార్, ఐ.రవికుమార్, ఎం.లక్ష్మి, వార్డు నాయకులు జి.వెంకటరావు, సిహెచ్ శ్రీను, ఎం.హరి, చంద్రశేఖర్, చంద్రమౌళి, ఢిల్లీరావు, ఆదిరెడ్డి శ్రీను, ఎస్‌కే మస్తాన్, సరస్వతి, శకుంతల, మంగ, అప్పలనాయుడు, శంకర్‌రావు, శంకర్, శివరాం ప్రసాద్, రాము, రెహమాన్, సిహెచ్.త్రినాథ్, కన్నయ్య, రమేష్, కిషోర్, దేముడు, నజీర్, బి.అప్పారావు, సీనియర్ నాయకులు ఎం.సునీల్, ఆదిరెడ్డి అప్పారావు, సబ్బవరపు శ్రీను పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తెలియజేయండి


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు శాంతినగర్ సచివాలయంలో శనివారం వార్డు పరిధిలోని సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ సమావేశం నిర్వహించారు. ముందుగా వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి, వాటి పురోగతిని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో సతీష్ మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని తనకు తెలియజేయాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. కొండవాలు ప్రాంతాల్లో ఇప్పటికే 95 శాతం అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. కార్యక్రమంలో సీవో వరలక్ష్మి, కె.చిన్నా, ఎస్.కృష్ణ, నర్సింగ్‌రావు, రామారావు, అప్పారావు, లావణ్య, శ్రీను, దుర్గాభవాని, స్వామి నాయుడు, నారాయణరెడ్డి, రమణరెడ్డి, అప్పలరెడ్డి, వరలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు విధుల్లోకి రావాలి


చీపురుతో చెత్త ఊడుస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు


పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్

సీతమ్మధార: నగరంలో వ్యర్థాలు పేరుకుపోతున్న నేపథ్యంలో సమ్మెలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులందరూ వెంటనే విధుల్లోకి రావాలని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు కోరారు. 14వ వార్డు సీతమ్మధారలో శనివారం ఆయన పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. వ్యర్థాలను ప్రతి ఒక్కరూ చెత్త డబ్బాలో వేయాలని, రోడ్డుపై వేయవద్దని కోరారు. కె.కె.రాజు స్వయంగా చీపురు పట్టుకుని చెత్తను ఊడ్చి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారిశుద్ధ్య కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. చర్చలు ఫలప్రదం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లంక భాస్కర్, బల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'అందరికీ న్యాయం చేస్తారు'

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు సీతంపేటలో శనివారం మన వార్డు.. మన శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులందరితో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరికీ న్యాయం చేస్తారని, అప్పటి వరకు సంయమనం పాటించి విధులకు హాజరు కావాలని కోరారు. మీ డిమాండ్లు ఏమున్నాయో ఒక వినతి పత్రం అందజేస్తే జీవీఎంసీ కమిషనర్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు, ఏపీడీవో దుర్గాప్రసాద్, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ క్లస్టర్ కమిటీల నియామకం


క్లస్టర్ 1, 2, 3, 4, 5 కమిటీల ప్రెసిడెంట్లు గుడ్ల రమణిరెడ్డి, బాణాల శ్రీనివాసరావు, కటుమూరి సతీష్, అల్లు శంకరరావు, పైడి కృష్ణారావు

తాటిచెట్లపాలెం: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గానికి పార్టీ క్లస్టర్ కమిటీలను నియమించారు. క్లస్టర్ 1 కమిటీ ప్రెసిడెంట్‌గా గుడ్ల రమణి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా జి.రఘురాం రెడ్డి, బోగవిల్లి గోవింద.. క్లస్టర్ 2 కమిటీ ప్రెసిడెంట్‌గా బాణాల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లుగా గాలి ప్రసాద్, జక్కంపూడి సత్తిబాబు.. క్లస్టర్ 3 కమిటీ ప్రెసిడెంట్‌గా కటుమూరి సతీష్, వైస్ ప్రెసిడెంట్లుగా జీవీఎస్ఎస్ఆర్ పట్నాయక్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి.. క్లస్టర్ 4 కమిటీ ప్రెసిడెంట్‌గా అల్లు శంకరరావు, వైస్ ప్రెసిడెంట్లుగా పి.వి.ఎస్. మురళీధర్, బయ భూలోక.. క్లస్టర్ 5 కమిటీ ప్రెసిడెంట్‌గా పైడి కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్లుగా నమ్మి నాగేశ్వరరావు, జాకీరుద్దీన్ నియమితులయ్యారు. వీరితోపాటు జాయింట్ సెక్రటరీలు, ట్రెజరర్‌లు, సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కూడా నియామకమయ్యారు.

అపూర్వ సమ్మేళనం.. ఆత్మీయ పరిమళం


ప్రిన్సిపాల్ పి.ఎస్.రావును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు


నృత్యం చేస్తున్న విద్యార్థులు

సీతంపేట: తాము చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాదాభినందనం చేశారు. ఈ అపూర్వ కలయికకు సీతంపేటలోని వి.టి. హైస్కూల్ వేదికైంది. పాఠశాల 77వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం స్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సదర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.రావును పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక అతిథులు హిందూ పత్రిక బ్యూరో చీఫ్ సుమిత్ భట్ట, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి.భవాని ప్రసాద్ పాఠశాల అభ్యున్నతిని కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వీటీ స్కూల్ కరస్పాండెంట్ రమణరావు, హెచ్ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోల్‌బాల్ టోర్నీలో విశాఖ క్రీడాకారుల సత్తా


పతకాలు పొందిన విశాఖ క్రీడాకారులు

మురళీనగర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రోల్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో విశాఖ క్రీడాకారులు సత్తా చాటారు. అండర్–14, అండర్–17 బాలుర విభాగాల్లో ప్రథమ స్థానం సాధించారు. ఈ మేరకు వీరికి ట్రోఫీలను అందించారు. ఈ సందర్భంగా శనివారం విజేతలను కోచ్ పూసర్ల సంతోష్‌కుమార్, తోట లలితప్రియ అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయకుమారి, ఆంధ్రప్రదేశ్ రోల్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జి.ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.